www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02
సంచిక:39,
మంగళవారం,
28.11.2023

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

## రైతు బంధు

ఎకరాకు ఏటా
రూ.16,000 కు
పెంచబడుతుంది

## కేసీఆర్ బీమా

దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు
₹5 లక్షల బీమా

# కేసీఆర్ భరోసా



## రెసిడెన్షియల్ స్కూళ్లు

అగ్రవర్ణ పేదలకు

అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున

## ఆసరా పింఛను

నెలకు
₹5,016 కు
పెంచబడుతుంది

## కారు గుర్తుకే ఓటేద్దాం
## తెలంగాణని గెలిపిద్దాం

## అసైన్డ్ భూములు

ఆంక్షలు ఎత్తివేత

## గ్యాస్ సిలిండర్

అర్హులైన పేద కుటుంబాలకు
₹400 కే

## సౌభాగ్యలక్ష్మి

₹3,000
నెలకు
పేద మహిళలకు

## కేసీఆర్ ఆరోగ్య రక్ష

ఆరోగ్య బీమా పరిమితి
₹15
లక్షలకు పెంపు

## సొంత భవనాలు

మహిళా స్వశక్తి గ్రూపులకు

## అన్నపూర్ణ పథకం

సన్నబియ్యం సరఫరా

రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి

## పింఛన్ దివ్యాంగులకు

నెలకు
₹6,016
కు పెంపు

www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:41, గురువారం, 30.11. 2023



## ప్రలోభాలకు లొంగకుండా ఓటెయ్యండి

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

3 లో



# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## ఎన్నికల బరిలో 2,290 మంది అభ్యర్థులు

- నేతల భవితవ్యాన్ని తేల్చనున్న 3.26 కోట్ల ఓటర్లు
- 35,655 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 4, 400 సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తింపు
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓటింగ్
- ఎన్నికల విధుల్లో 2.5 లక్షల మంది సిబ్బంది
- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

తెలంగాణలో మరి కొన్ని గంటల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానుంది. దీని కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. ఈ సారి అసెంబ్లీ బరిలో 2,290 మంది నిలబడగా.. 3.26 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తెలంగాణ శాసనసభకు 119 మంది సభ్యులను ఎన్నుకునేందుకు జరిగే పోలింగ్ కోసం రంగం సిద్ధమైంది. దీని కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఈ పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది.

**737 కోట్లు సీజ్**

106 నియోజకవర్గాల్లో ఇదే సమయంలో ఓటింగ్ కొనసాగనుండగా.. 13 వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. తెలంగాణ వ్యాప్తంగా 3.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా కలిసి 2,290 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని రేపు తేల్చనున్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. కాగా.. ఈ ఎన్నికల విధుల్లో 2.5 లక్షల మంది సిబ్బంది పాల్గొననున్నారు. ఈసారి తొలిసారిగా తెలంగాణలో దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించారు. ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా నవంబర్ 30న ఐటీ సంస్థలతో సహా అన్ని ప్రైవేటు సంస్థలకు సెలవు ప్రకటించాలని ఈసీ ఆదేశాలు

..మిగతా 3 లో

# నిర్భయంగా ఓటు వెయ్యండి

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్రాజ్




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా.. ప్రతి

..మిగతా 3 లో



## దీక్షాదివస్‌కు పిలుపునిచ్చి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించారు

మంత్రి కేటీఆర్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

3 లో

# పదేళ్లలో చేసిందేం లేక అసహనం

## అందుకే బీజేపీ నేతలపై దాడులు

- ఎన్నికల్లో ఓడిపోతామనే తెగబడుతున్నారు
- గూండాల దాడులకు బీజేపీ భయపడదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- యెండలపై దాడిని ఖండించిన డీకే అరుణ



**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

పదేండ్ల పాలనలో చెప్పుకునేలా చేసిందేమీ లేకపోవడంతో ప్రజలు కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను నమ్మకపోవడంతో ఆ పార్టీలో అసహనం పెరిగిందని, దీంతో రోజురోజుకూ ప్రజాదరణ పొందుతున్న బీజేపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. సంఘ విద్రోహశక్తులకు వ్యతిరేకంగా పోరాడే చరిత్ర బీజేపీదని, గుండాల దాడులకు భయపడదని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. బాన్సువాడ క్యాంపు కార్యాలయంలో నిద్రిస్తున్న బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణతో పాటు బీజేపీ కార్యకర్తలపై బీఆర్ఎస్ గుండాలు దాడి చేయడాన్ని కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. కార్యాలయాన్ని విధ్వంసం చేయడంతోపాటుగా లక్ష్మీనారాయణ డ్రైవర్‌పై భౌతికదాడులకు దిగడం హేయనీయమని మండిపడ్డారు. వైఫల్యాలతో జనం తిరగబడుతుంటే.. వారి సమస్యలను పరిష్కరించకుండా.. బీజేపీపై దాడులకు

..మిగతా 3 లో

# ఎన్నికలు సజావుగా జరగాలి

## ప్రత్యేక పూజలు చేసిన రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి

2 లో





సకల జనుల సౌభాగ్య తెలంగాణే ధ్యేయంగా

మోదీ గ్యారంటీ

బిజెపి మానిఫెస్టో 2023



- తెలంగాణకు తొలి బీసీ ముఖ్యమంత్రి
- యూపీఎస్‌సీ తరహాలో ఆర్నెల్లకోసారి పారదర్శకంగా టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలు
- డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ఉచిత ల్యాప్‌టాప్స్
- ప్రతి నెలా 1న ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు
- వరికి రూ.1000 బోనస్‌తో రూ.3,100 కనీస మద్దతు ధర
- ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రైతులకు రూ.2,500 పెట్టుబడి మద్దతు
- రైతులకు ఉచితంగా పంట బీమా
- ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి 4 ఉచిత గ్యాస్ సిలిండర్లు
- నవజాత బాలికలపై 2 లక్షల లబ్ది చేకూరేలా ఫిక్స్‌డ్ డిపాజిట్.
- పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, గ్రామీణ పేదలకు ఇంటి పట్టాలు.
- పెట్రోల్, డీజిల్‌పై సుమారు రూ.15 వ్యాట్ తగ్గింపు
- రైతులకు ఉచితంగా పాలిచ్చే ఆవు
- ఎస్సీ ఉపవర్గీకరణ వేగవంతం
- మత ప్రాతిపదికన రిజర్వేషన్ల తొలగింపు
- అందరికీ ఉచిత విద్య, వైద్యం
- ఆగస్టు 27న “రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం”
- 10 లక్షల మంది మహిళలకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు
- ఎస్‌హెచ్‌జీ మహిళలకు 1% వడ్డీకి రుణాలు
- జీహెచ్ఎంసీ పరిధిలో వరదనీరు, డ్రైనేజీ వ్యవస్థ సంపూర్ణ ప్రక్షాళన
- బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ




బిజెపి జెండా... సకల జనులకు అండ...



కమలం పువ్వు గుర్తుకే మన ఓటు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# పదేళ్లలో చేసిందేం లేక అసహనం

**మొదటిపేజీ తరువాయి**

దాడులకు పాల్పడడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే బీఆర్ఎస్ నాయకులు భౌతిక దాడులకు దిగుతున్నారని ఇరువురు ధ్వజమెత్తారు. కేసీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే ప్రజా క్షేత్రంలో బీజేపిని నేరుగా ఎదుర్కోవాలి తప్పా.. ఇలాంటి దాడులు చేయించడం పిరికిపంద చర్య అని వారు మండిపడ్డారు. ముఖ్యమంత్రి డైరెక్షన్ లోనే ఈ దాడులు జరుగుతున్నాయనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశాడు. బాన్సువాడ నియోజకవర్గంలో గెలుపు బీజేపీదే అని తెలిసి బీఆర్ఎస్‌లో వణుకు మొదలైందని వారు పేర్కొన్నారు. దాడి చేసి గెలవాలని చూడటం పిరికిపంద చర్యగా డీకే అరుణ పేర్కొన్నారు. ఓటమి భరించలేక దాడులకు తెగబడుతున్నారని ఆమె విమర్శలు చేశారు. ఇంటికెళ్లి గుండాయిజం చేయడతంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వచ్ఏ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, బీఆర్ఎస్ నేతల ఆటలు ఇక సాగవని ఆమె స్పష్టంచేశారు. బాధ్యతగల అసెంబ్లీ స్పీకర్ అయిన పోచారం శ్రీనివాసర్ రెడ్డి యెండల ఇంటిపైకి వెళ్లి దాడి చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనంగా ఆమె ఫైరయ్యారు. బీజేపి అభ్యర్థి ఇంటిపై వెళ్లి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బీజేపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణకు భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు.

# నిర్భయంగా ఓటు వెయ్యండి

**మొదటిపేజీ తరువాయి**

నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా 35,655 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని.. పోలింగ్‌కు ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయని వికాస్‌రాజ్ పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ చేశామని వెల్లడించారు. ఎన్నికల విధుల్లో 1.85 లక్షల మంది పాల్గొననున్నారని చెప్పారు. ఈ సిబ్బంది బుధవారం సాయంత్రంలోపు పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకుంటారని స్పష్టం చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ పరిశీలన కోసం 22 వేల మంది మైక్రో అబ్జర్వర్లు, స్క్వాడ్ల నియామకం చేశారని పేర్కొన్నారు.



# దీక్షాదివస్‌కు పిలుపునిచ్చి ఎలక్షన్ కోడ్ ఉల్లఘించారు

- మంత్రి కేటీఆర్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- రక్తదానైం చేసిన కేటీఆర్

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

దీక్షా దివస్కు పిలుపునిచ్చి మంత్రి కేటీఆర్ ఎలక్షన్కోడ్ నియమాలను ఉల్లఘించారని.. కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్.. జి నిరంజన్ తెలంగాణ సీఈఓకి ఫిర్యాదు చేశారు. నవంబర్ 29న రాష్ట్రవ్యాప్తంగా దీక్ష దివస్ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునివ్వడం.. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిన్నటితో ఎన్నికల ప్రచారం ముగిసిందని.. 144 సెక్షన్ అమలులో ఉన్నా, మీడియాపై ఆంక్షలు ఉన్నా దీక్షా దివస్ కార్యక్రమాలు చెయ్యడం ఓటర్లను ప్రభావితం చెయ్యడమే అవుతుందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్న మంత్రి కేటీఆర్పై.. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. రేపు జరగబోయే పోలింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్న ఓటర్లను.. ఆంధ్రా సరిహద్దుల వద్ద ఏపీ పోలీసులు ఆపుతున్నారని కాంగ్రెస్ నేతలు ఈసీకి తెలిపారు. ఇక్కడున్న బీఆర్ఎస్కు మద్దతుగా.. ఏపీ పోలీసులు పనిచేస్తున్నారని అందుకే ఓటర్లను ఆపుతున్నారని భావిస్తున్నామన్నారు. సరిహద్దుల్లో పోలీసులు ఓటర్లను ఆపవద్దని సీఈవోను కోరినట్లు తెలిపారు.

రాష్ట్ర్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన బీఆర్ఎస్ మంత్రులు, నేతలపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరామన్నారు. బీఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా డబ్బులు పంచి ఓట్లు వేయించుకునేలా పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వికాస్రాజ్కు ఫిర్యాదు చేశామన్నారు. ఈసీ ఉందా.. పోలీసు వ్యవస్థ పనిచేస్తుందా అన్న సంశయం ప్రజల్లో ఏర్పడిందని కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఛైర్మన్ జి. నిరంజన్ పేర్కొన్నారు. పోలీసులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని.. పోలీసు వ్యవస్థ పనిచేస్తుందా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా పోలీసులు చూస్తారా ? అన్న అనుమానం నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. అంబర్ పేటలో విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్నా ఎవరూ ఏమీ చేయలేకపోతున్నారని.. ఇలాగే కొనసాగి రేపు ఏమైనా జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం నవంబరు 29న దీక్షా దివస్ స్ఫూర్తిగా పునరంకితం అవ్వాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని చెప్పారు. నవంబరు 29న దీక్షా దివస్ సందర్భంగా.. రక్తదానాలు చేయాలని, రోగులకు పండ్లు పంపిణీ చేయాలని బీఆర్ఎస్ క్యాడర్కు పిలుపునిచ్చారు.



# ప్రలోభాలకు లొంగకుండా ఓటెయ్యండి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన హైదరాబాద్‌లోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయని, తెలంగాణలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ప్రజలెవరూ డబ్బులు సహా ఇతర ప్రలోభాలకు లొంగకుండా.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ అవినీతి రహిత, ప్రజాస్వామ్యయుత రాష్ట్రంగా వెల్లివిరియాలని అమ్మవారిని కోరుకున్నట్లు వెల్లడించారు. 17 రోజుల తర్వాత 41 మంది కార్మికులు సొరంగం నుంచి సురక్షితంగా బయటకు వచ్చారని, ఇది నిజంగా గొప్ప విషయమన్నారు. వారంతా క్షేమంగా ధైర్యంగా బయటకు వచ్చినందుకు అమ్మవారికి ప్రార్థనలు చేసినట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు చర్చలు జరిపి కార్మికులను బయటకు తీసుకురావడం గొప్ప విషయంగా అభివర్ణించారు.



# కారు జోరు.. మళ్లీ కేసీఆరే!

## అధికార పార్టీకే ఓటు వేసిన సర్వేలు

- మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని వెల్లడి
- కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగినా.. ఓటర్లలో అనుమానాలు
- సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయన బీఆర్ ఎస్ ధీమా
- పోల్ మేనేజ్ మెంట్ పై బీఆర్ఎస్ స్పెషల్ ఫోకస్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

తెలంగాణ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే అనేక సర్వేలు వెల్లడయ్యాయి. అధిక శాతం సర్వేలు బీఆర్ఎస్, కొన్ని సర్వేలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తాయని చెప్పాయి. రాష్ట్రంలో ఏ పార్టీ గెలవబోతున్నదంటే ఎవ్వరూ ఇదమిత్థంగా చెప్పలేకపోతున్నా.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు నమ్మకంతో ఉన్నారు. ఓటరు నాడి పట్టుకోవడం ఎంతో కష్టంగా మారిందని సర్వే సంస్థలు చెప్పాయి. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య కొన్ని నియోజకవర్గాల్లో టఫ్ ఫైట్ నడుస్తోంది. ఎవ్వరూ ఊహించని రీతిలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగినా.. ఓటర్లలో నమ్మకాన్ని కల్పించలేకపోయింది. అయితే ఈ గ్రాఫ్ అధికారం తెచ్చే స్థాయిలో ఉన్నదా? అన్నది డౌటే. ఇక హస్తం పార్టీ ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేకత, ఆరు గ్యారెంటీలను నమ్ముకున్నది. మరోపక్క సంక్షేమపథకాలు తమను గెలిపిస్తాయని, మూడు సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి దక్షిణాదిలో చరిత్ర సృష్టిస్తుందని ఆపార్టీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు.

**బీఆర్ఎస్ వెంటే ప్రజలు**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేకత మీద ఆశలు పెట్టుకున్నా.. ప్రజలు మాత్రం అధికార పార్టీకి మద్దతుగా ఉన్నట్లు సర్వేలను బట్టి స్పష్టం అవుతుంది. దీనికితోడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రజలకు చేసిన మేలు.. పదేండ్లు ప్రజలు బీఆర్ఎస్ పాలనను చూశారు కనక.. కాంగ్రెస్ పార్టీకి ఒక్క చాన్స్ ఇవ్వరని పొలిటికల్ నిపుణులు భావిస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు అంతంత మాత్రంగానే ఉండటంతో బీఆర్ఎస్ పార్టీ లీడర్లు జోష్తో చెబుతున్నారు. ఇక రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజలు తమకే ఓటు వేస్తారని బీఆర్ఎస్ అంచనా. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైలెంట్ మోడ్ ఉందని.. ప్రజలంతా గులాబీ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ చెప్పారు. రైతు బంధు, సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల కరెంటు, పింఛన్లు ఈ అంశాలు తమకు అనుకూలంగా ఉండబోతున్నాయని బీఆర్ఎస్ భావిస్తోంది. సంక్షేమాన్నే తమ ప్రచారంలో ప్రధానంగా చేసుకుంది.

**పోల్ మేనేజ్ మెంట్ లో దూకుడు**

కర్ణాటక ఎన్నికల వరకు బీజేపీ మొత్తగా రాష్ట్రంలో కనుమరుగైంది. ఈసారి పెద్దగా ఆశలేదు ఆ పార్టీకి. అయితే ఓ 20 సీట్ల మీద ఆ పార్టీ ఫోకస్ పెట్టి పని చేస్తున్నా.. అక్కడా నిరాశే వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఓట్లు చీలితే.. కొన్ని చోట్ల విజయం సాధిస్తామని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య టఫ్ ఫైట్ జరిగితే మాత్రం బీజేపీకి ఎక్కా సీట్లు రాకపోవచ్చు. రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో ఫైట్ జరిగితే ప్రజలు ఈ రెండు పార్టీల్లో ఏదో ఒకటి ఎంచుకుంటారు తప్ప.. మూడో పార్టీ వైపు చూడరని నిపుణులు అంటున్నారు. ఎన్నికల వేళ పోల్ మేనేజ్ మెంట్ ఎంతో కీలకంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం చేస్తున్న ప్రచారాలు ఒక ఎత్తైతే .. ఎన్నికల ముందు రోజు ఓటర్ ను పోలింగ్ బూతు వరకు తీసుకెళ్లడం మరో ఎత్తుగా మారింది. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ ముందంజలో ఉంది. చివరి రోజు డబ్బు, మద్యం ఏరులై పారితే అంచనాలు తలకిందులై ఫలితాలు మారే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.



# పోలింగ్ కు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

జారీ చేసింది. అక్టోబర్ 9న ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి నవంబర్ 28వ తేదీ వరకు రాష్ట్రంలో సుమారు రూ.737 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం, ఉచితాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ పేర్కొంది.

**375 కంపెనీల కేంద్ర బలగాలు**

తెలంగాణా ఎన్నికల విధుల్లో 375 కంపెనీల కేంద్ర బలగాలు ఉన్నాయి. 65 వేలమంది తెలంగాణ పోలీసులు ఉన్నారు. 18 వేల మంది హోంగార్డులు కూడా పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించనున్నారు. మొత్తం 4400 సమస్యాత్మక ప్రాంతాలకు అదనంగా సిబ్బందిని కేటాయించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల విధుల్లో అస్సాం రైఫిల్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఈ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 119 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే తెలంగాణలో ఈ సారి బీజేపీజనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఒప్పందం ప్రకారం బీజేపీ 111, జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తోంది. కాంగ్రెస్ 118 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. మిత్రపక్షమైన సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం నగరంలోని తొమ్మిది స్థానాల్లో పోటీ చేస్తోంది.

# బీజేపీ ప్రముఖులు ఓట్లేసేదిక్కడే..

- బర్కత్ పురలో కిషన్ రెడ్డి
- ముషీరాబాద్ లో లక్ష్మణ్
- సలీంనగర్ లో త్రిపుర గవర్నర్ నల్లు
- రాంనగర్ లో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ
- కరీంనగర్ లో ఓటేయనున్న బండి సంజయ్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా గురువారం రోజు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు బీజేపీకి చెందిన ప్రముఖులు ఆయా సెగ్మెంట్లలో తమ ఓట్లను వేయనున్నారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అంబర్ పేట నియోజకవర్గంలోని బర్కత్ పురలోని దీక్ష మోడల్ హైస్కూల్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఓటు వేయనున్నారు. మలక్ పేట నియోజకవర్గం సలీంనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ లో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ముషీరాబాద్ సెగ్మెంట్ రాంనగర్ లోని జేవీ హైస్కూల్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఓటు వేయనున్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ గద్వాల నియోజకవర్గంలో ఎంఏఎల్‌డీ కాలేజీలో ఓటును వేయనున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జ్యోతి నగర్ సాధన స్కూల్ లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఓటు వేయనున్నారు. హుజురాబాద్ సెగ్మెంట్ కమలాపూర్ సెంట్రల్ ప్రైమరీ స్కూల్ లో ఈటల రాజేందర్ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# పరిశోధన పత్రం సమర్పించిన ప్రో.హమీదభి



**సికింద్రాబాద్,విశాలభారతి:** దుబాయ్ లోని బిట్స్ పిలానీ వేదికగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హమీదాబి తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఓయూలో మైక్రోబయాలజీలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆమె " పర్యావరణ సుస్థిరత – కొత్త నమూనాలు, అభివృద్ధి " అనే అంశంపై ఈ నెల 26 నుంచి 29 వరకు దుబాయ్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో "మల్టీ ఫంక్షనల్ మైక్రోబియల్ సర్ఫ్యాక్టెంట్స్ ఫర్ సస్టైనబుల్ ఆగ్రో – ఫుడ్ ఇండస్ట్రీ" అనే అంశంపై తాను చేసిన పరిశోధనపై సమర్పించారు. యూఏఈ, భారత్, అమెరికా, కెనడా, ఉజ్బెకిస్తాన్, మొరాకో దేశాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వాతావరణ మార్పు, ఆహార భద్రత, నీటి నిర్వహణ, ముడి చమురు కాలుష్యాన్ని తగ్గించటం సహా ఆయా అంశాలపై అకాడమిక్, పరిశ్రమ నిపుణులు చర్చించారు. డాక్టర్ హమీదాబీ దుబాయ్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రం సమర్పించటం పట్ల వీసీ ప్రో. రవిందర్, రిజిస్ట్రార్ ప్రో.పి. లక్ష్మీనారాయణ లు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఎన్నికలు సజావుగా జరగాలి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** నిన్నటి వరకు ప్రచారాలతో హోరెత్తించి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు పడిన అగ్రనేతలు ఇప్పుడు ఆలయాలకు పోటెత్తుతున్నారు. ఓటర్ల మనసేంటో అర్థంగాక గందరగోళంతో తమకు విజయాన్ని ప్రసాదించాలని దేవుళ్లకు ప్రార్థనలు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు పార్టీల కీలక నేతలు ఆలయాల సందర్శనలో బిజీగా ఉన్నారు. తమ పార్టీని గెలిపించాలని పూజలు నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఇప్పటి వరకు సభలు,సమావేశాలు, రోడ్ షోలు, బహిరంగ సభలతో ఓటర్లను ఆకర్షించేందుకు పలు యత్నాలు చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇక భగవంతుడిపై భారం వేశారు. తమపార్టీని గెలిపించాలని దేవాలయాల్లో పూజలు చేస్తున్నారు. దీంట్లో భాగంగా రేపు పోలింగ్ తేదీ రావటంతో చార్మినార్‌లో భాగ్యలక్ష్మి ఆలయంతో పాటు బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ నాగలక్ష్మి ఆలయంలో కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రేపు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని



సూచించారు. ఉత్తరాఖండ్‌లో సొరంగంలో చిక్కుకున్న కార్మికులు సురక్షితంగా బయటకు రావడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన 41 మంది కార్మికులు సొరంగం నుంచి అమ్మవారి ఆశీస్సులతో సురక్షితంగా బయటపడ్డారని.. కిషన్‌రెడ్డి తెలిపారు. అన్నిశాఖల



అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. హైదరాబాద్ నాంపల్లి దర్గాను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, వీ.హనుమంత్ రావు, వి.హనుమంతరావు, మల్లు రవి, అంజన్ కుమార్ యాదవ్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిర్లా టెంపుల్ లో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

- పోలింగ్ నిర్వహణకు పటిష్ఠ భద్రత
- ప్రతి వాహనం కు జి.పి.ఎస్
- వాహనాల్లో సిబ్బందితో పాటు పోలింగ్ మెటీరియల్ పంపిణీ
- సమస్యాత్మక కేంద్రాలపై గట్టి నిఘా
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్, తుంగతుర్తి నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా హుజూర్ నగర్ కు 29 రూట్లు ఏర్పాటు చేసి 38 పెద్ద బస్ లు, 17 చిన్న బస్ లు,కార్ లు 35, ఆటోలు 176 అలాగే 3 కంటేనర్స్ మొత్తం 269 ఏర్పాటు చేసామని చెప్పారు . అలాగే కోదాడకు 25 రూట్లు ఏర్పాటు చేశామని, పెద్ద బస్సులు 28, చిన్న బస్సులు28, కార్లు 28, ఆటోలు 190 , కంటేనర్స్ 3, మొత్తం 277 ఏర్పాటు చేశామని అన్నారు. సూర్యాపేట కు 24 రూట్లు ఏర్పాటు చేసి పెద్ద బస్సులు24, చిన బస్సులు 24, కార్లు 24,ఆటోలు 166 మొత్తం 238 ఏర్పాటు చేయనైనదని అన్నారు. అలాగే తుంగతుర్తి కి 34 రూట్లు ఏర్పాటు చేసి పెద్ద బస్సులు 34, చిన్న బస్సులు 25, కార్లు 34, ఆటోలు 196, కంటేనర్స్ 3 మొత్తం 292 ఏర్పాటు చేశామని జిల్లా అంతటా 1076 వాహనాలు ఏర్పాటు చేసామని అన్నారు. నాలుగు నియోజక వర్గాలలో పి.ఓ, ఏ. పి.ఓ, ఓ.పి.ఓ లు 4804 తో పాటు రిజర్వ్ 903 మంది మొత్తం 5772 మందిని ఎన్నికల విధులకు నియమించామని అన్నారు. 1201 కేంద్రాల కు గాను 2979 బి.యు లు, 1508 సి.యు లు, అలాగే వివిఫ్యాట్స్ 1695 కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన 16739 మంది వికలాంగులకు 1201 పోలింగ్ కేంద్రాలలో 728 ప్రాంతాలలో 708 వీల్ ఛైర్స్ అందుబాటులో ఉంచాని, అలాగే 728 మంది వాలంటరీస్ లను నియమించి సేవలందిస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో గల 173 పోలింగ్ కేంద్రాలలో రిజర్వ్ తో మొత్తం 199 మందిని నియమించామని అన్ని చోట్ల గట్టి నిఘా తో పాటు నిరంతరం పర్యవేక్షణ ఉంచామని అన్నారు. అలాగే ప్రతి వాహనానికి, సెక్టార్ అధికారుల వాహనాలకు కూడా జి.పి.ఎస్. సిస్టం అనుసంధానం చేయడం జరిగిందని, ఆయా నియోజక వర్గాలతో పాటు జిల్లా స్థాయిలో కూడా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో 3500 మంది పోలీస్ బృందాలు ఏర్పాటు తో పాటు పోలింగ్, కౌంటింగ్ కు జిల్లా అంతటా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. తదుపరి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బంది తో మాట్లాడి మెటీరియల్ ను పరిశీలించి సలహాలు, సూచనలందించారు. బుధవారం సాయంత్రానికే జిల్లాలోని నాలుగు నాలుగు నియోజకవర్గాల పరిధిలోని 1201 పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో సిబ్బందితో పాటు పోలింగ్ సంబంధించిన మెటీరియల్ అంతటిని పంపడం జరిగిందని, హైద్రాబాద్ నుండి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోలింగ్ అనంతరం జిల్లా పరిధిలో ఆర్.టి.సి ప్రయాణం ఉచితంతో పాటు హైద్రాబాద్ వెళ్లే సిబ్బందికి సాధారణ చార్జెస్ తో వెళ్లొచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ వీర బ్రహ్మ చారి, తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పోలింగ్ కు సర్వము సిద్ధం

- సికింద్రాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి
- బూత్ కు చేరిన ఎన్నికల సామగ్రి

**సికింద్రాబాద్,విశాలభారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ( 70 ),అధికారులు అధికారులు ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య క్లాస్ రూమ్ కాంప్లెక్స్ (డీఆర్సీ) కేంద్రంగా, పోలీసులు ఎస్కట్స్ తో 20 రూట్స్ కు 63 బస్సుల్లో తరలించారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ జైపాల్ రెడ్డి పర్యవేక్షణ లో ప్రతీ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సికింద్రాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్లారెడ్డి, అధికారులు పాండు నాయక్,పద్మసుందరి, సూదంష్, హేమలత, నటరాజ్ , భూజేందర్ బాబు,శ్రీధర్ రెడ్డి లు దగ్గర్నుంచి మొత్తం ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ చేస్తున్నారు. తెలిపారు. సికింద్రాబాద్ లో 2 లక్షల 62 వేల 517 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 102 కేంద్రాల్లో 223 పోలింగ్ బూత్ లను 101 కార్యాలయల్లో ఏర్పాటు చేశారు. 4,567 మంది ఉద్యోగుల తోపాటు 150 మంది వాలంటిర్స్ విధుల్లో ఉన్నారు. 326 మంది వివిధ హోదాల్లో పోలీసులు విధుల్లో పాల్గొంటారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్స్ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 53.3% ఓట్లు పోల్ అయిన విషయం తెల్సిందే. మరి ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత వరకు పెరుగుతుందా లేదా తగ్గుతుందో వేచి చూడాల్సిందే. మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిర్యాల సాయి



**శాలిగౌరారం, విశాలభారతి:** ఈనెల 30న జరిగే పోలింగ్లో ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ నాయకులు మిర్యాల సాయి తెలిపారు . ప్రజాస్వామ్య దేశంలో ఓటును ఆయుధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరు తమ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు.



# సిసి టీవీ నిఘాలో ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూమ్స్

- ఆర్మ్స్ సిబ్బందితో బందోబస్తు.
- ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి:** ఎన్నికల ముగిసిన తర్వాత ఎన్నికల సామాగ్రిని భద్రపరచనున్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను బుధవారం ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. ఆర్మ్స్ సిబ్బంది తో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపినారు. పూర్తి బారికేడ్ లు ఏర్పాటు చేశాం అన్నారు. లైటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఎస్పీ గారు వెంట డిఎస్పి నాగభూషణం, ఆర్ఐ నారాయణరాజు, భద్రతా సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది ఉన్నారు.



# అయ్యప్ప స్వామి దర్శనం కోసం పాదయాత్ర

- అయ్యప్ప భక్తుడికి ఘన సన్మానం

**కోదాడ, విశాల భారతి:** సమాజం సుభిక్షంకై కాలినడకన అయ్యప్ప స్వామి దర్శనానికి పాదయాత్రతో వెళ్లడం అభినందనీయమని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం కోదాడ ప్రాంత వాసి చుక్కా రామారావు 32 రోజుల పాటు సుమారు 1300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకొని వారి నివాసానికి చేరుకున్న సందర్భంగా వారిని కలిసి ఘనంగా సన్మానించారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ జగనీ ప్రసాద్, యశ్వంత్ స్వామి, జితేంద్ర ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు



## వృద్ధులకు, దివ్యాంగులకు

# కేంద్రాల వద్ద మెరుగైన సేవలు

- పోలింగ్ కేంద్రాల వద్ద వాలంటరీస్ తప్పక ఉండాలి
- గుర్తించిన కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గం లోని దివ్యాంగులకు, వయో వృద్ధులకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో చక్రాల కుర్చీలు, ఉచిత రవాణా ఆటో సౌకర్యం కల్పించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు .పోలింగ్ కేంద్రాలలో వృద్ధులకు మెరుగైన సేవాలందలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు బుధవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ స్టేషన్ల లోని దివ్యాంగులు, వయోవృద్ధులకు ఏర్పాటు చేసిన వాలంటీర్లను, ఉచిత రవాణా ఆటోలు, చక్రాల కూర్చీ లను డి డబ్ల్యూవో జ్యోతి పద్మ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలలో అంధుల కోసం బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.సాక్ష్యం ఈసీఐ యాప్ ద్వారా దివ్యాంగులు ఎలక్షన్ కమిషన్ అందించే సేవలు అలాగే పోలింగ్ కేంద్రాల్లో దివ్యంగుల కోసం ఏర్పాటు చేసిన సేవలు పొందవచ్చు అన్నారు. దివ్యాంగులు, వయో వృద్ధులకు పోలింగ్ రోజున ఇబ్బందులు కలగకుండా 728 లొకేషన్స్లో 728 మంది పిడబ్ల్యుడి వాలంటీర్స్ 728 ఆటో లను 708 వీల్ చైర్స్ తో పాటు ఉచిత రవాణా ఆటోలను అందుబాటులో ఉంచామని, అలాగే సర్వీస్ అందించేందుకు వాలంటిరీలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ కిరణ్మయి, వినోద్ కుమార్, బి ఎల్ వోలు, వాలంటీర్లు ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాట శ్రీనివాస్ గౌడ్ కు 50 వేల మెజారిటీ పక్కా
- రుద్రారం మాజీ సర్పంచ్ వెంకన్న, కాంగ్రెస్ నేత బి.రామ్ గోపాల్



**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రుద్రారం మాజీ సర్పంచ్ వెంకన్న, సీనియర్ నాయకులు బి.రామ్ గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ...పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హస్తం గుర్తుకు ఓటు వేసి కాట శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు, డబుల్ బెడ్రూం, దళిత బంధు పేరుతో బీఆర్ఎస్ ప్రజలను మోసగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారని, ఓటు ద్వారా ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ శ్రేణులు పార్టీ గెలుపు కోసం కష్టబడి పని చేశారని, పటాన్ చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరబోతోందని తెలిపారు.



# ఎంపీటీసీ వెంకట రామిరెడ్డికి ఘన సన్మానం

**భద్రాచలం, విశాల భారతి:** సెంటెన్స్ స్కూల్ లో స్కూల్ డే ప్రోగ్రాం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి నీ ఘనంగా చాలువతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ప్రసంగిస్తూ గుండాల ఎంపిటిసి స్కూల్ డే ప్రోగ్రాం కి రావడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు ప్రజలకు సేవ చేస్తూ వారి ఆదరాభిమానాలు చవిచూసిన గొప్ప వ్యక్తనీ అన్నారు ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు పిలవంగానే వచ్చినందుకు పిల్లల తరపున స్కూల్ యాజమాన్యం తరపున అభినందనలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ స్కూల్ డే కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం

**కేంద్రాలకు ఈవీఎంలు తరలింపు**

**ఆర్మూర్, విశాల భారతి:** గురువారం జరిగే శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధమైనట్లు ఎన్నిక రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్ లు తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి బుధవారం మధ్యాహ్నం రుట్ల వారిగా పట్టణం గ్రామాల్లోని పోలింగ్ బూతులకు తరలి వెళ్లారు. ఆర్మూర్, ఆలూర్, నందిపేట్, డొంకేశ్వర్, మాక్లూర్ మండలాలతో పాటు ఆర్మూర్ పట్టణంలో 111 పోలింగ్ కేంద్రాలు ఉండగా 217 బూతులను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 25 పోలింగ్ బూతుల కోసం 1050 మంది పోలీస్ సిబ్బంది నియమించారు. వీరిలో పిఓలు 2007 మంది ఏపీవోలు 217 ఇతర సిబ్బంది 434 మంది అదనంగా రిజర్వ్ ఎన్నిక సిబ్బంది ఉన్నారు. నియోజకవర్గంలో 21 లను ఏర్పాటు చేసి ఈ రూట్ లలో 38 బస్సులను ఏర్పాటు చేశారు. 21 డిస్ట్రిబ్యూట్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి సి యు కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్ తో పాటు 40 వస్తువులతో కూడిన బ్యాగులు అందజేశారు. ఆయా రూట్ లో బస్సులలో వెళ్లే ఎన్నికల సిబ్బందిని పోలీసుల బందోబస్తుల మధ్య తరలి వెళ్లారు.

# కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణకు ఈసీ ఆదేశం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** తెలంగాణ ఎన్నికల ప్రచారం చివరి రోజున భారాస అభ్యర్థి కౌశిక్‌రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హుజూరాబాద్ ఎన్నికల అధికారులను ఆదేశించింది. మంగళవారం జరిగిన ప్రచారంలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపిస్తే జైత్రయాత్ర.. ఓడితే శవయాత్ర.. నేను ఏ యాత్ర చేయాలో మీరే నిర్ణయించుకోండి' అంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఈసీనివేదిక కోరింది..



# కాంగ్రెస్ నాయకుని ఇంటిపై పోలీసు అధికారుల దాడి

**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఇంటిపై పోలీసు, స్పెషల్ అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ.. మా ఇంటి వద్ద పోలీసుల హల్ చల్ దాదాపు ముడు గంటల పాటు ఇంట్లో సోదలు నిర్వహించి మహిళలు ఉన్నారు. అని చూడకుండా భయబ్రాంతులకు గురిచేసిన ఏలెక్షన్ ఆఫిసర్స్ పోలీసులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపు కోసం పని చేస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యని గృహనిర్బంధం చేసిన పోలీసులు వారి కుటుంబ సభ్యులను కలవడానికి వచ్చిన కార్యకర్తలను చెదరగొట్టినా పోలీసులు పోలీసుల సహాయంతో భయ బ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్న కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం కష్టపడుతు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికిరెప్పల కాపాడుతున్న మంచాల ఎల్లయ్యను ఇబ్బంది పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరాని హెచ్చరించారు.మంచాల ఎల్లయ్యకి ఏం జరిగిన కడియం శ్రీహరిదే బాధ్యత అని అన్నారు.



# నేడే పోలింగ్

- అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సిబ్బంది
- ఉ.7 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్
- సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘాపెట్టామన్న ఆర్వో
- గెలుపు ధీమాలో ఎవరికివారే
- డిసెంబర్ 3న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**పాలకుర్తి, విశాల భారతి:** దాదాపు నెల రోజుల పాటు జోరుగా సాగిన ఎన్నికల సమరానికి నేటి పోలింగ్ తో తెరపడనుంది. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 294 బూత్ లు, 352 పోలింగ్ టీంలు, 1,408 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 352 మంది పీఓలు, 352 మంది ఏపీఓలు, 704 మంది ఓపీఓలను కేటాయించినట్లు చెప్పారు. 36 రూట్లల్లో 36 మంది సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామని చెప్పారు. వికలాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు, హెల్పర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రోజు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని, సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని ఆర్వో రోహిత్ సింగ్ తెలిపారు. మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, నోటాతో కలిపి అభ్యర్థుల జాబితా 16 వరకు ఉంటుందని చెప్పారు. ఈసీ నిర్దేశించిన ఏదైనా గుర్తింపు కార్డుతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. కాగా ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్నాయి. పాలకుర్తి ఎమ్మెల్యే పదవి ఎవరిని వరించనున్నదో ఆ రోజున తేలనుంది.

# ఆర్మూర్లో త్రిముఖ పోటీ..

- నువ్వా నేనా అన్నట్టు బరిలో నిలిచిన బలమైన అభ్యర్థులు
- రసవత్తరంగా మారిన ఆర్మూర్ రాజకీయం

**ఆర్మూర్, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో యువకుల ఓట్లు కీలకం కానున్నవి. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మున్సిపల్, ఆర్మూర్, డొంకేశ్వర్, ఆలూర్, నందిపేట్, మాక్లూర్ మండలాల్లో 217 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 2,10,217 మంది ఓటర్లు ఉండగా, దాదాపు సగం వరకు 18 ఏళ్ల నుంచి 39 ఏళ్లు ఉన్న యువకుల ఓట్లే ఉన్నాయి. ఆర్మూర్ నియోజకవర్గ ఓటర్లలో 98,274 మంది పురుష ఓటర్లు కాగా,1,11,937 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 18 ఏళ్ల నుంచి 39 ఏళ్ల వయస్సు గల యువకులైన ఓటర్లు 1,04,502 మంది ఉన్నారు. గురువారం జరగనున్న ఆర్మూర్ అసెంబ్లీ 2023 ఎన్నికల్లో సుమారు 50 శాతం ఉన్న యువతీ, యువకులు, నిరుద్యోగులు అభ్యర్థుల గెలుపు ఓటముల్లో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీ ముగ్గురు బలమైన అభ్యర్థులను బరిలో ఉంచడంతో ముగ్గురి మధ్య నువ్వా నేనా అన్నట్లు త్రిముఖ పోటీ ఆర్మూర్లో నెలకొంది. ఏది ఏమైనా వచ్చే నెల మూడవ తేదీన ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల తీర్పు ఏ పార్టీ అభ్యర్థికి పట్టం కట్ట నున్నారో ఓటర్ నాడి ఫలితాల అనంతరం తెలియనుంది.

**ప్రలోభాల పర్వం తో పదవి అందేన?**

సుమారు గత రెండు నెలల ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసి పోలింగ్ దశకు చేరుకుంది. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులు ప్రచార ఘట్టం ముగియడంతో ప్రలోభాల పర్వానికి తెరలేపినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. గత రెండు నెలలుగా ప్రజలకు తామెంటో వివరించడానికి గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి చెప్పుకున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార ఘట్టం ముగియడంతో ఎలాగైనా ఎమ్మెల్యే పదవులను అందు కోవాలన్న ఉద్దేశంతో బుధవారం సాయంత్రం నుంచి ప్రలోభాల పర్వానికి అభ్యర్థులు తెర లేపారు.





# ఎన్నికల విధుల్లో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎస్పీ అపూర్వరావు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- ఎన్నికలు సజావుగా జరుగుటకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలి
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

**నల్లగొండ,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర శాసనసభ 2023 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా యస్.పి కె.అపూర్వ రావు ఐపిఎస్ అన్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల ఈ వి యం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు కేంద్రం ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ విజయ్ సింగ్ మీనా తో కలిసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పార మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమం (బ్రీఫింగ్ సెషన్ )ను నిర్వహించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎన్నికల సిబ్బందికి సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల లో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని,పలు జాగ్రత్తలు సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు,మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని,ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు.ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలికులు విజయ్ సింగ్ మీనా మాట్లాడుతూ రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. డిస్ట్రిబ్యుషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి, రేపు పోలింగ్ పూర్తయ్యాక సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాల వదిలి వెళ్లరాదని అన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు.

# ఖాకీ నిఘాలో పోలింగ్ కేంద్రాలు

**లక్షమందితో పటిష్ఠ బందోబస్తు**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**రాష్ట్రంలో పోలింగ్‌కు మరి కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈవీఎంలు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయి. కేంద్ర సాయుధ పోలీసు బలగాల రక్షణ మధ్య పోలింగ్ సిబ్బంది.. వాళ్లకు నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు ప్రశాంతంగా చేరుకొని ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా.. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానం చేశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఉన్నతాధికారులు పర్యవేక్షించే సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.కెమెరా మౌంటెడ్ వాహనాల తో పాటు.. గస్తీ వాహనాలు పోలింగ్ కేంద్రాల చుట్టూ చక్కర్లు కొడుతూ ఎవరైనా గుమిగూడినా.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా చర్యలు తీసుకోనున్నారు. ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు. ఇందులో 45 వేల మంది రాష్ట్ర పోలీసులు.. 3వేల మంది ఇతర శాఖలకు చెందిన ఖాకీలు, 50 కంపెనీల స్పెషల్ పోలీసులు, 375 కంపెనీలకు చెందిన కేంద్ర బలగాలు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. వీళ్లకు అదనంగా 23,500 మంది హోంగార్డులు సైతం ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. కర్ణాటక నుంచి 5వేల మంది హోంగార్డులు, మహారాష్ట్ర నుంచి 5వేలు, చత్తీస్‌గఢ్ నుంచి 2500, మధ్యప్రదేశ్ నుంచి 2వేలు, ఒడిషా నుంచి 2వేల మంది హోంగార్డులు విధులు నిర్వహించనున్నారు. కేంద్ర సాయుధ పోలీస్ బలగాల్లో సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, అస్సాం రైఫిల్స్, ఇండో టిబెటన్ బోర్డర్ ఫోర్స్, సశస్త్ర సీమాబల్కు చెందిన పోలీసులు ఉన్నారు.ఒక్కో కంపెనీలో 80 నుంచి 100 మంది ఉంటారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండతో పాటు ఇతర జిల్లాలకు బలగాలను పంపించారు. మద్యం, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. 28వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 6గంటల వరకు మద్యం, కల్లు దుకాణాలు మూసేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పాటు స్థానిక పోలీసులు పహారా కాస్తున్నారు. ఓటర్లు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.







# పేదలకు కేంద్రం గుడ్‌న్యూస్

**మరో ఐదేళ్లపాటు రేషన్ ఫ్రీ**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు గుడ్న్యూస్ చెప్పింది. 2024 జనవరి 1 నుంచి మరో 5 సంవత్సరాల పాటు 81 కోట్ల మంది అర్హులకు నెలకు ఒకరికి 5 కిలోల చొప్పున రేషన్ ఉచితంగా అందించనున్నట్లు తెలిపింది. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద పేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం అందించనున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనకు వచ్చే ఐదేళ్లలో రూ.11.8లక్షల కోట్లు ఖర్చవుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ నిర్ణయాలను అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనను కేంద్రం.. దేశంలో కొవిడ్ విజృంభించిన సమయంలో పేదలకు అండగా ఉండేందుకు 2020లో ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద అర్హులకు ఒకరికి 5కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తోంది. ఈ పథకం 2023 డిసెంబరు 31తో గడువు ముగియగా.. కేంద్ర కేబినెట్ తాజా నిర్ణయంతో మరో ఐదేళ్లపాటు కొనసాగనుంది. మరోవైపు.. కేంద్రం, రాష్ట్రాల మధ్య పన్ను రాబడిని పంచుకోవడంపై నిర్ణయం తీసుకునే 16వ ఆర్థిక సంఘం విధివిధానాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అనురాగ్ ఠాకూర్ తెలిపారు. 16వ ఆర్థిక సంఘం తన నివేదికను 2025 అక్టోబర్ నాటికి సమర్పిస్తుందని.. 2026 ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఐదేళ్ల కాలానికి సిఫార్సులు చెల్లుబాటు అవుతాయని చెప్పారు.



# రెప్పపాటులో కండువా మారుస్తున్న పార్టీ నాయకులు

**బెల్లంపల్లి, విశాలభారతి :**సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నాయకులు ఊసరవెల్లిని మించి రంగులు మారుస్తున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో పట్టణంలోని 33 వ వార్డుకు చెందిన తోట మధు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పార్టీ అధిష్టానం పట్టించుకోవడంలేదని పార్టీని వీడి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. పార్టీ అధిష్టానం మళ్ళీ పిలవగానే, రెండు గంటల సమయం మించకుండానే సొంతగూటికి చేరారు. రంగులు మార్చే ఊసరవెల్లి కంటే ముందుగా నాయకులు పార్టీ కండువాలు కప్పుకొని రంగులు మారుస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.





## ప్రజాస్వామ్య పండగ కోసం..

# పల్లెబాట పట్టిన పట్నం వాసులు..

**విశాలభారతి** తెలంగాణలో ఓట్ల పండుగ గురువారం జరుగనున్నది. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉద్యోగ.. ఉపాధి పనుల కోసం హైదరాబాద్ రాగా.. ఈ క్రమంలో నగరం నుంచి వివిధ ప్రాంతాలకు జనం బయలుదేరి వెళ్తున్నారు. తెలంగాణలో ఓట్ల పండుగ గురువారం జరుగనున్నది. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉద్యోగ.. ఉపాధి పనుల కోసం హైదరాబాద్ రాగా.. ఈ క్రమంలో నగరం నుంచి వివిధ ప్రాంతాలకు జనం బయలుదేరి వెళ్తున్నారు. ఈ క్రమంలో జంటనగరాల పరిధిలోని బస్టాండ్‌లన్నీ ప్రయాణికులతో కిక్కిరిశాయి. జూబ్లీ బస్టాండ్, ఎంజీబీఎస్ బస్టాండ్‌తో పాటు ఉప్పల్ క్రాస్ రోడ్డు ప్రయాణికులతో కళకళలాడాయి. ఎన్నికల సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సైతం అన్ని ఏర్పాట్లు చేసింది.రద్దీ ఉన్న మార్గాల్లో అదనంగా బస్సు సర్వీసులను పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులతో ట్రావెల్స్‌కు చెందిన బస్సులు సైతం కిక్కిరిశాయి. ఇదిలా ఉండగా.. పోలింగ్ సందర్భంగా ఈ నెల 30న ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సిందేనని ప్రైవేటు సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలను ఆదేశించింది. అలాగే, ఐటీ కంపెనీలకు కూడా సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీలు సెలవులు ప్రకటించటంతో హైదరాబాద్ నుంచి ఉద్యోగులు స్వగ్రామాల బాటపట్టారు. హైదరాబాద్‌విజయవాడ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఉన్నది. అలాగే ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భద్రాచలం, కొత్తగూడెంతో పాటు పలు ప్రాంతాలకు వెళ్లే వాహనాలతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.




# విధుల్లో పక్షపాతం వహించారు

**ముగ్గురు పోలీసు అధికారులపై ఈసీ సస్పెన్షన్ వేటు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**విధి నిర్వహణలో పక్షపాతం, నిర్లక్ష్యం వహించారని ఈసీ ఆదేశాల మైరకు.. హైదరాబాద్లో ముగ్గురు పోలీసు అధికారులను సీఎస్ సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ ఇన్స్పెక్టర్ జహంగీర్లు ఉన్నారు. నిన్న ఎన్నికల తనిఖీల్లో ఉన్న ఫ్లైయింగ్ స్క్వాడ్ ముషీరాబాద్లోని.. సంతోష్ ఎలైట్ అపార్ట్మెంట్లో డబ్బులు పంచుతున్నారని సమాచారం వచ్చింది. అక్కడి చేరుకున్న ఎఫ్ఎస్‌టి బృందాన్ని చూసి స్థానికులు పరారయ్యారు. అక్కడే నిలిపి ఉన్న AP28CH6759 నంబరు గల కారులో 18లక్షలు, చెక్‌బుక్, 2సెల్‌ఫోన్లను ముషీరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన కారు, నగదు ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ కుమారుడు ముఠా జైసింహదిగా గుర్తించిన పోలీసులు.. కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్లో నిందితుల పేర్లు మాత్రం గుర్తు తెలియని వారివిగా నమోదు చేశారు. సెక్షన్లు కూడా సరైనవి పెట్టలేదు. కాగా ఈ విషయంపై సీపీ సందీప్ శాండిల్యా ఆరా తీయగా.. సదరు కేసులో ముఠా గోపాల్ స్నేహితులు సంతోష్, సుధాకర్ను అరెస్ట్ చేసినట్లు ముషీరాబాద్ పోలీసులు తెలిపారు.దీంతో ఘటనపై దృష్టి సారించిన ఈసీ.. ముషీరాబాద్ ఇన్స్పెక్టర్ జహంగీర్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేయాలని సీఎస్ను ఆదేశించింది. దీంతో ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ముషీరాబాద్ ఇన్స్పెక్టర్గా అదే స్టేషన్లో పనిచేసే డీఐ వెంకట్ రెడ్డి నియామిస్తూ హైదరాబాద్ సీపీ ఉత్తర్వులిచ్చారు. సెంట్రల్ జోన్ డీసీపీగా ప్రస్తుతం టాస్కోర్స్ డీసీపీ నితిక పంత్ లేదా ట్రాఫిక్ డీసీపీ 2 గా ఉన్న అశోక్ కుమార్, లేదా ట్రాఫిక్ డీసీపీ3 గా ఉన్న డి శ్రీనివాస్ లను నియమించే అవకాశం ఉందని తెలిపారు. చిక్కడపల్లి ఏసీపీగా ఎన్నికల కోడ్లో బదిలీ కాని అధికారి నియమితులు అవుతారని సీపీ శాండిల్య వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
గురువారం,
30.11.2023
హైదరాబాద్




నేచురల్ స్టార్ నాని

# ఎక్కడ పార్టీ జరిగిన 'ఒడియమ్మ' పాటే మ్రోగాలి

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా శౌర్యువ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం విడుదలకు ముందే పెద్ద మ్యూజికల్ హిట్ అవుతోంది. ఇప్పటికే ఈ సినిమాలోని మూడు పాటలు చార్ట్‌బస్టర్‌స్‌గా నిలవగా, ఈరోజు నాలుగో పాట ఒడియమ్మను వర్ధమాన్ కాలేజ్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ తో కలసి హీరో నాని వేదికపై ఒడియమ్మ పాటకు డ్యాన్స్ చేయడం కన్నులపండ గలా అనిపించింది. సంగీత దర్శకుడు హేషామ్ అబ్దుల్ వహాబ్ పెప్పీ, లైవ్లీ , గ్రూవీ పార్టీ నెంబర్ గా ఈ పాటని కంపోజ్ చేశారు. ఎలక్ట్రానిక్ బీట్‌లు, ఎనర్జిటిక్ వొకల్స్ పాటని ఇన్స్ట ట్ హిట్ మార్చాయి. ధృవ్ విక్రమ్, శృతి హాసన్, చిన్మయి శ్రీపాద అద్భుతంగా పాడిన ఈ పాటకు అనంత శ్రీరామ్ ఆకట్టుకునే సాహిత్యం అందించారు. దేవదాసు నుండి ఏఎన్ఆర్ మాటలు పాటలో చేర్చడం అదనపు ఆకర్షణగా నిలిచింది. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఇలాంటి ఎనర్జిటిక్ సాంగ్ ని ఇంత ఎనర్జిటిక్ ఆడియన్స్ ముందు లాంచ్ చేయడం ఆనందంగా వుంది. ఇక్కడ మీ అందరినీ చూస్తుంటే ఫస్ట్ డే మార్నింగ్ షో హౌస్ ఫుల్ థియేటర్ ని చూస్తున్నట్లు వుంది. ఈ రోజు ఇక్కడ రావడం మీ అందరికీ బాగా వర్క్ అవుట్ అయ్యింది. పనిలో పనిగా హాలీడే కూడా దొరికేసింది (నవ్వుతూ). ఈ సినిమాకి మీ చైర్మన్ గారు నిర్మాత అనే కంటే మీరంతా నిర్మాతలే. ఇది మీ ప్రొడక్ట్. మీరు వోన్ చేసుకుకోవచ్చు. రిలీజ్ రోజున టికెట్స్ దొరక్కపొతే ఇది మా సినిమా మాకు టికెట్స్ ఇవ్వకపోవడం ఏమిటనే అడగండి (నవ్వుతూ). ఈ పాట మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ఇకపై మీరు ఎక్కడికి వెళ్ళిన, పార్టీ ఎక్కడ జరిగినా ఈ పాటే మోగాలి. డిసెంబర్ 7న హాయ్ నాన్న విడుదలౌతుంది. ఇది మన సినిమా. అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు. దర్శకుడు శౌర్యువ్ మాట్లాడుతూ.. ఈ కాలేజ్ నా ఫ్యామిలీ లాంటిది. చైర్మన్ విజయేందర్ రెడ్డి గారు నా బ్రదర్ లాంటి వారు. డిసెంబర్ 7 హాలీడే అని చెప్పేశారు కాబట్టి అందరూ వెళ్లి సినిమా చూడండి'' అన్నారు. నిర్మాత డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సహజంగా ఈ వేదికపై నిలుచుని లెక్చర్స్ ఇస్తాను. కానీ ఈ రోజు సినిమా వేడుకలో మాట్లాడటం చాలా ప్రత్యేకమైన అనుభూతి. నాని గారికి ధన్యవాదాలు. డిసెంబర్ 7.. హాలీడే'' అన్నారు.

# హైదరాబాద్‌లో చందమామ కుటుంబం



చందమామ కాజల్ అగర్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఓవైపు సీనియర్ హీరోలతో జోడీ కడుతూనే మరోవైపు ఉమెన్ సెంట్రిక్ చిత్రాల్లోనూ అవకాశాలు అందుకుం టుంది. మరి ఇన్ని తెలుగు సినిమాలు చేస్తోన్న అమ్మడు కాపురం ముంబైలో ఉంటుందా? హైదరాబాద్ లో ఉంటుందా? ఈమె షూటింగ్ లతో బిజీగా ఉంటే బిడ్డను ఎవరు చూసుకుంటున్నారు? అని అభిమానులకు చాలా సందేహాలున్నాయి. తాజాగా వాటన్నింటిపై అమ్మడు క్లారిటీ ఇచ్చేసింది. ప్రస్తుతం కాజల్ 'సత్యభామ' అనే లేడీ ఓరియేంటెడ్ సినిమా ఒకటి చేస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'మేజర్' చూసిన వెంటనే శశికిరణ్ తో పనిచేయాలనిపించింది. సత్యభామకి ఆయన దర్శకుడు కాకపోయినా నిర్మాతగా చేస్తోన్న సినిమాలో నేను నటిస్తున్నాను. భగవంత్ కేసరి సమయంలో హైదరాబాద్ లో ఈ కథ విన్నా. ఈ సినిమాలో నటించాలని మకాం ముంబై నుంచి హైదరాబాద్ కి మార్చేసా. అప్పటి నుంచి కుటుంబంతో కలిసి ఇక్కడే ఉంటున్నా. బాబను చూసుకుంటూ షూటింగ్ కి వెళ్తున్నా. సత్యభామ కోసం మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకున్నా. ఈ సినిమాలో నటించడానికి విజయశాంతి గారు స్ఫూర్తి. యాక్షన్ సన్నివేశాల్లో ఆమె గుర్తొస్తారు. ఇంతకు ముందు సినిమాలు ఒక ఎత్తతే..ఇది మరో ఎత్తు. షూటింగ్ క్లైమాక్స్ వచ్చేసింది. మంచి సినిమా అవుతుంది' అన్నారు. మొత్తానికి కాజల్ సెకెండ్ ఇన్నింగ్స్ ని తెలివిగానే ప్లాన్ చేసినట్లు కనిపిస్తుంది. హిందీలో కెరీర్ ఆరంభంలో నటించింది. ఆ తర్వాత తెలుగు సినిమాల్లోనే స్థిరపడింది. ఇక్కడ దక్కిన గుర్తింపు హిందీలో దక్కలేదు. దీంతో పెళ్లి తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటుందని అంతా భావించారు. కానీ ఆ గుర్తింపుతోనే తెలుగు లో మళ్లీ లేడీ సింగంలా దూసుకొచ్చింది. సీనియర్ నాయికల జాబితాలో హీరోయిన్ అవకాశాలు చేజిక్కించు కుంటుంది. మరో మూడు..నాలుగేళ్లు ఇక్కడే సినిమాలు చేసే అవకాశం ఉంది.

# మార్చి 8న థియేటర్స్ లో డబుల్ ఇస్మార్ట్



డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని వారి మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షూటింగ్ లో ప్రధాన తారాగణం పాల్గొంటుంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్న ఈ చిత్రంలో కొందరు ప్రముఖ నటీనటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. 'డబుల్ ఇస్మార్ట్' మార్చి 8, 2024న మహా శివరాత్రికి ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీని స్పష్టం చేయడానికి మేకర్స్ వందరోజుల కౌంట్ డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ రామ్ పోతినేనిని ట్రెండీ హెయిర్‌డో, షేడ్స్ ధరించి సూపర్ స్టైలిష్ ఇంకా మ్యాసీవ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. షర్టు, జీన్స్‌తో జాకెట్ ధరించి, తుపాకీని పట్టుకొని టెర్రిఫిక్ గా కనిపించారు రామ్. అతని వెనుక చాలా వెపన్స్ ఉన్నాయి. సినిమాలో మనం చూడబోతున్న మాస్, యాక్షన్ వైబ్ ని పోస్టర్ సూచిస్తుంది. ఇస్మార్ట్ శంకర్‌తో సహా పలు చిత్రాలలో పూరీ జగన్నాధ్‌కు సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ 'డబుల్ ఇస్మార్ట్'కు సంగీతం అందిస్తున్నారు.

# అనిల్ రావిపూడి లాంచ్ చేసిన 'మెకానిక్' కాన్సెప్ట్ పోస్టర్




టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్ పై మణి సాయి తేజ,రేఖ నిరోషా జంటగా నటిస్తూ, నాగ మునెయ్య(మున్నా) నిర్మాతగ ముని సహేకర దర్శకత్వం వహిస్తున్నా చిత్రమ్ "మెకానిక్". ట్రబుల్ షూటర్... ట్యాగ్ లైన్. ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకొని డిసెంబర్ 15న విడుదలకి సిద్ధమౌతోంది . సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి గారు ఈ సినిమా టీజర్ కు సంబంధించిన పోస్టర్ ను లాంచ్ చేయడం జరిగింది.ఈ సినిమాలో సిద్ శ్రీరామ్ పాడిన "నచ్చే సావే పిల్లా నచ్చేసావే " పాట INSTAGRAM లో 100M+ VIEWS సాదిచగా ...YOUTUBE లో 8M+ VIEWS సాదించి ట్రెండింగ్ లో ఉంది...ఇదే సినిమా నుంచి రిలీజ్ అయినా " TOLET BOARD ఉంది నీ ఇంటికి " అనే మరో పాట 1.6M+ VIEWS తో ముందుకు దూసుకు పోతోంది ....ఈ సినిమా నుండి కైలాష్ ఖేర్ పాడిన మరో ఎమోషనల్ సాంగ్ అతి త్వరలో మీ ముందుకు రాబోతోంది.. తనికెళ్ల భరణి, నాగ మహేష్, సూర్య, సమ్మెట గాంధీ, కిరీటి, ల్యాబ్ శరత్, మాస్టర్ చక్రి, ,వీర శంకర్ ,జబర్దస్త్ దొరబాబు సునీత మనోహర్, సంధ్య జనక్ తధితరులు నటిస్తుండ గా.... పుష్పా ఫైట్ మాస్టర్ డ్రాగన్ ప్రకాష్ మాస్టర్ స్టంట్స్ అందించారు .... నందిపాటి శ్రీధర్ రెడ్డి మరియూ కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలుగా వ్యవహారించారు ..ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, హిందీ భాషల్లోను వచ్చే డిసెంబర్ 15 న విడుదల చేయబోతున్నట్టు దర్శక నిర్మాతలు వెల్లడించి టీజర్ కాన్సెప్ట్ పోస్టర్ ను రిలీజ్ చేసిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# హనుమాన్ నుంచి మూడవ సింగిల్ ఆవకాయ ఆంజనేయ పాట విడుదల

దర్శకుడు ప్రశాంత్ వర్మ, హనుమాన్ టీం తేజ సజ్జ లీడ్ రోల్ నటించిన ఒరిజినల్ సూపర్ హీరో చిత్రం 'హనుమాన్' రెండవ పాట సూపర్ హీరో హనుమాన్‌ని లాంచ్ చేసి ప్రమోషన్స్ లో దూకుడు పెంచారు. బాలల దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ పాట చిన్నారులతో పాటు పెద్దలను కూడా ఆకట్టుకుంది. ఈ రోజు, హనుమాన్ టీమ్ చిత్రంలోని మూడవ సింగిల్ ఆవకాయ ఆంజనేయ సాంగ్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. మాసీ బీట్ లతో కూడిన ఈ గ్రూవీ ఫోక్ సాంగ్ అనుదీప్ దేవ్ అద్భుతంగా స్వరపరిచారు. అమృత అయ్యర్ తో పాటు వయసుమళ్ళిన మరో మహిళ ఆవకాయ ఊరగాయను సిద్ధం చేస్తున్న సన్నివేశంతో పాట ప్రారంభమవుతుంది. కొంతమంది ముసుగులు ధరించిన వ్యక్తులు ఆమెపై దాడి చేయడానికి ప్రయత్నిస్తారు. అప్పుడు వారిని రక్షించడానికి ఆంజనేయ స్వామి వంటి హనుమంతుడు వస్తాడు. ఆవకాయను తయారుచేసే సంప్రదాయం, యాక్షన్ ఎపిసోడ్ అద్భుతంగా బ్లెండ్ అవుతూ విజిల్స్ వేయాలనిపించేలా ఆకట్టుకున్నాయి. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. ఆవకాయ ఆంజనేయ పాట చాలా ప్రత్యేకం. ఈ పాటతోనే ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టాం. టీజర్ తో సినిమాకి చాలా మంచి హైప్ వచ్చింది. జనాల్ని చాలా ఆకట్టుకుంది. సినిమాపై చాలా అంచనాలు నెలకొన్నాయి. ఈ పాటలో మంచి ట్విస్ట్ వుంది. శివేంద్ర గారు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. నాగేంద్ర గారు బ్రిలియంట్ సెట్ వర్క్ చేశారు. సాయి బ్రిలియంట్ గా ఎడిట్ చేశారు. సింహా గారు మంచి లిరిక్స్ ఇచ్చారు. సాహితి అద్భుతంగా పాడారు. ఈ పాట తెలుగు తమిళ్ కన్నడ లో సాహితి పాడారు. హిందీలో సునిదీ చౌహాన్ పాడారు. మలయాళంలో సితార పాడారు. ప్రతి భాషకు చాలా కేర్ తీసుకుంటున్నాం. వేరే భాషలో చూసినప్పుడు డబ్బింగ్ సినిమాలా అనిపించకుండా ఒరిజినల్ ఫీలింగ్ నే కలిగిస్తుంది. నిర్మాత నిరంజన్ గారు ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. ఆయనకి ప్రత్యేకంగా ధన్యవాదాలు'' తెలిపారు.

# 'డంకీ'లోనూ తాప్సీతో కుస్తీ సీన్‌లో కింగ్ ఖాన్



షారూక్ ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతోన్న చిత్రం 'డంకీ'. రీసెంట్‌గా 'లుట్ పుట్ గయా..' అనే సాంగ్‌ను 'డంకీ డ్రాప్ 2'గా మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. హార్డీ పాత్రలో షారూక్, మను పాత్రలో తాప్సీ మధ్య ఉండే ప్రేమను తెలియజేసే ఈ పాటకు వరల్డ్ వైడ్ అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యాన్స్, సినీ ప్రేక్షకులతో పాటు సంగీతాభిమానులు సైతం ఈ పాటకు ఫిదా అయ్యారు. ఇప్పుడు మరోసారి జవాన్ సినిమాలో కుస్తీ గ్రౌండ్ మ్యాజిక్‌ను షారూక్ డంకీలోనూ తాప్సీతో రిపీట్ చేస్తున్నారు. హీరోయిన్స్ అందరూ షారూక్ ఖాన్‌తో కుస్తీ చేయాలని అంటూ మరో నెటిజన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డంకీ' చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్ కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈ చిత్రానికి రచయితలు. ఈ చిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ అవుతుంది.

# అధర్వ చాలా కొత్తగా ఉంటుంది

హీరో కార్తీక్ రాజు



క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఎన్నో చిత్రాలు వచ్చాయి. మొదటి సారిగా క్లూస్ టీం ప్రాముఖ్యతను చూపించేలా 'అధర్వ' చిత్రాన్ని తెరకెక్కించారు.

ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్‌స్‌గా వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో హీరో కార్తీక్ రాజు మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివే.. దర్శకుడు మహేష్ రెడ్డి గారిని పది నిమిషాలు కథ చెప్పమన్నాను. కథ ఇంట్రెస్టింగ్‌గా ఉండటంతో.. ఆ చర్చలు మూడు గంటల పాటు జరిగాయి. విన్న వెంటనే కథ బాగా నచ్చింది. అలా అధర్వను ప్రారంభించాం. ఇందులో హీరో పాత్రకు ఆస్తమా ఉంటుంది. అందుకే పోలీస్ అవ్వాలనే కోరిక ఉన్నా కాలేకపోతాడు. చివరకు క్లూస్ టీంలో జాయిన్ అవుతాడు. నిర్మాతలు (శ్రీనివాస్, సుభాష్) ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. సినిమాకు సెట్లు కావాలంటే సెట్లు వేయించారు. మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఖర్చుకి ఎక్కడా వెనుకాడలేదు. క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ అన్నీ కూడా ఒకే ఫార్మాట్‌లో ఉంటాయి. కానీ ఈ మూవీలో ఎలాంటి క్లూస్ లేని ఓ కేసుని ఎలా పరిష్కరించారు అనేది ఆసక్తిరకంగా ఉంటుంది. అదే ఈ సినిమాలో కొత్త పాయింట్. క్లూస్ టీం కోసం స్పెషల్‌గా షోను వేయించాం. మూవీని చూసి వారంతా సంతోషించారు. జనరల్‌గా వాళ్లు క్రైమ్ థ్రిల్లర్‌లను చూడరంట. కానీ మా అధర్వను చూసి మెచ్చుకున్నారు. క్లూస్ టీం ఆఫీసర్లు కార్తీక్ రాజు పాత్రలా ఉండాలని కాంప్లిమెంట్ ఇచ్చారు. శ్రీనివాస్ గారు ఈ సినిమా కోసం చాలా ఖర్చు పెట్టారు. డబ్బు కోసం సినిమా చేయడం లేదని, మంచి సినిమా తీసి ఇవ్వండని మాత్రమే చెప్పారు. బడ్జెట్ గురించి ఎప్పుడూ ఆయన ఆలోచించలేదు.